**కథ**

# సరైన శిక్ష

**"ఇదుగో శాంతమ్మా! ఈ తెల్ల దుప్పటి, తలగడ కవర్లు సర్ఫ్‌లో ఓ గంట బాగా నాననిచ్చి ఉతుకు. తెలుసుగా అయ్యగారికి మల్లె పూవులాంటి పక్కంటే ఇష్టం" అంటూ వాటిని బాత్‌రూమ్‌లో బట్ట లుతుకుతున్న శాంతమ్మ ముందు వేసి వంటింట్లోకి వెళ్ళిపోయింది శారద,**

భర్త మనసెరిగి ప్రవర్తించే శారదంటే చాలా అభిమానం శాంతమ్మకు. ఎంతో సామాన్యంగా సాధారణ అందచందాలతో ఉండే శారదని చూసినప్పుడల్లా 'అదృష్టం బావుండాలిగానీ అందచందాలెందుకు? ఆ అదృష్టం బుద్ధితో ముడిపెట్టి ఉంది. తన బుద్ధే సరిగ్గా ఉండి ఉంటే శారద స్థానంలో తనే ఉండేదిగా' అని అనుకోకుండా ఉండలేదు.

గులు కూడా పట్టించుకోడు. నా ఇష్టాయిష్టాలేంటో తెలుసుకునే ప్రయత్నమే చేయడు. తన ఖర్చులకు జల్సాలకి వాడుకోగా, అదీ నేను అడగ్గా అడగ్గా ఏదో ఇంత పారేస్తాడు. దాంతో సర్దలేక తల ప్రాణం తోకకొస్తుంది. ఇదుగో ఇప్పుడు మా మావయ్యా, ఆయన తల్లీ వచ్చారు. ఇంట్లో బియ్యం నిండు కొన్నాయి. వాళ్ళకింత కాఫీ ఇవ్వాలన్నా గతి లేదు''

సాయంత్రం చిన్నచిన్న పూలున్న తెల్లటి షిఫాన్ చీర కట్టుకొని సన్నజాజుల దండ తలనిండుగా పెట్టుకొని, పడక్కుర్చీలో కూర్చొని ఊలుతో చిన్న చిన్న సాక్సులు అల్లుతోంది శారద. చేతులు వాటి పని అవి చేసుకుపోతున్నా ఆమె చూపులు మాత్రం మాటిమాటికి భర్త రాకకోసం వీధి చివరి వరకూ తారాడటం, అక్కడే కూర్చొని చిక్కుడు కాయలు వలుస్తున్న శాంతమ్మ గమనిస్తూనే ఉంది.

ఇంతలో ఎదురింటి శ్యామల వచ్చింది. శారదని చూస్తూనే ''ఏంటి.. ఎక్కడికో వెళ్ళడానికి తయారయినట్లున్నావ్ శారదా'' అంటూ అడిగింది.

ఆమె చూపుల్లోని ఈర్ష్య శాంతమ్మ కంటపడింది గానీ భర్త రాకకోసమే ఎదురుచూస్తోన్న శారద గమనించలేదు. ''ఇవాళ నా పుట్టినరోజు కదా- బిర్లామందిర్‌కి వెడదామనుకున్నాం. ఏ పని వచ్చి ఆలస్యం అయిందో- లేకుంటే ఈపాటికి వచ్చేవారే'' అంది శారద అల్లిన సాక్సులను అటూ ఇటూ తిప్పి చూసుకొంటూ.

''మిమ్మల్ని చూస్తే ఎంతో ముచ్చట వేస్తుంది శారదా! ఒకరంటే ఒకరు ఎంత ప్రాణంగా ఉంటారు. 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' అంటారు. నీ కంట్లో నలుసు పడితే తన కంట్లో పడినంతగా ఫీలవుతారు మీ ఆయన. నువ్వూ అంతే. అనుక్షణం ఆయన కనుసన్నల్లో మసులుతుంటావ్. మేమూ ఉన్నాం ఎందుకు? చావలేక, బతకలేక పిల్లల మొహం చూసి ఓ కప్పు కింద కలిసి కాపురం చేస్తున్నాం. ఉత్తరదక్షిణ ధృవాల్లా బతుకుతున్నాం. నా గురించి పట్టించుకోకపోతే పోనీ పిల్లల బాగో

ఆమె మాటలకడ్డొస్తూ ''ఎంత కావాలేంటి'' అంటూ అడిగింది శారద, రాజారావ్‌కి ప్రశాంత వాతావరణం ఇష్టం. అతని కిలాంటి దృశ్యాలు నచ్చవు. చూసి తట్టుకోలేడని తెలిసే ఆమెకెంతో కొంత ఇచ్చి పంపించేయాలన్న ఉద్దేశ్యంతో.

''చాలా మంచి పిల్లవు. ఇట్టే ఇతరుల కష్టాలనర్థం చేసుకుంటావ్. ఓ వంద ఉంటే ఇవ్వమ్మా. మళ్ళీ ఏదో లాగ ఇచ్చేస్తాను'' అంది శ్యామల.

''తెస్తానుండండి'' అంటూ లోపలికి వెళ్ళింది శారద.

ఆమె వంక చూస్తూ, ''దేనికైనా పెట్టి పుట్టాలంటారు. ఏందో పెళ్ళివాడిని కట్టుకొన్నా మహారాణిలా సుఖపడుతోంది. పైసా కట్నం కూడా తీసుకోలేదట. మా అమ్మానాన్నలు- నా మొగుడికి యాభై వేలు కట్నం ఇచ్చి పెళ్ళి చేశారు. ఏం లాభం- నానా బాధలు పెడుతున్నాడు.

పైసా కట్నం తీసుకోలేదు. పైగా పెళ్ళి ఖర్చులూ భరించాడు ఆయనే. తెచ్చిన జీతమంతా ఈవిడకే ఇస్తాడు. ఒక్కటంటే ఒక్క చెడ్డ అలవాటు లేదు. బంగారు కొండ. మనిషి నలుపుగానీ మనసు పసిమే అనుకో. ఇద్దరికీ ఏమంత పని ఉంటుందని? అయినా భార్య ఎక్కడ కందిపోతుందోనన్నట్లు నిన్ను పనిలో పెట్టాడు. ఇంత మంచి దేవుడ్లాంటి భర్త దొరికితే శారదలా నేను రోజూ అతని కాళ్ళు కడిగి ఆ నీళ్ళు చల్లుకొనేదాన్ని. మరి ఈయన మొదటి భార్య ఎంత మూర్ఖురాలో, ఇంత మంచి మొగుణ్ణి వదులుకొంది. అంతా ప్రాప్తంలే. శారద కింత అదృష్టం రాసిపెట్టి ఉంది కాబట్టే ఆ పాపిష్టిది అలా వదులుకొంది'' అంటూ ఇంకా ఏదో చెప్పబోతున్న శ్యామల, శారద రాక గమనించి మాట లాపేసింది. ఆమె ఇచ్చిన నోట్లందుకొని వాళ్ళింటి వైపు అడుగులేసింది.

వెడుతోన్న శ్యామల వంక చూసి నిట్టూర్చింది శారద.

''పాపం... పెద్ద కుటుంబం. బాధ్యత తెలీని భర్తతో పాపం ఎలా వేగుతోందో? ఆమెని చూస్తే జాలీ వేస్తుంది ఒక్కోసారి కోపమూ కలుగుతుంది. భర్త సంపాదన లేనప్పుడు తన పెద్ద పిల్లలను ఏ పనికీ పంపదు. పోసుకోలు కబుర్లతో టైమ్ వేస్టు చేస్తుందే తప్ప, నా దగ్గరికొచ్చి టైలరింగ్, ఎంబ్రాయిడరీ, బాగ్‌లల్లటం అదీ నేర్చుకోమంటే నేర్చుకోదు. ఆ పిల్లల్నీ పంపదు. వాళ్ళేమో టీవీల ముందు అతుక్కుపోతారే తప్ప ఓ పని నేర్చుకొందామన్న ఇంట్రస్టే చూపించదు. ఆ భర్తతో- పిల్లలతో పొద్దస్తమానం చాకిరీ చేస్తూ, ఇవెక్కడ నేర్చుకొంటుందీ వయసులో'' అంటూ శ్యామల మీద జాలిపడుతున్న శారదని చూస్తే, శాంతమ్మకామె మీద గౌరవం మరింత పెరిగింది.

నిజమే. శారద ఒక్క క్షణాన్నీ వ్యర్థం చేయదు. భర్త సంపాదన సరిపోదంటూ, వేణ్ణీళ్ళకు చన్నీళ్ళంటూ అతను వారిస్తున్నా ఉద్యోగం చేస్తే అలిసిపోతానని వద్దన్నారు. ఇంటిపట్టునుండి ఇంతో- అంతో సంపాదిస్తే అలసట ఉండదని, ఆయనకి నచ్చజెప్పి బ్యాగ్‌లల్లటం, చీరలపై ఎంబ్రాయిడరీ చేయటం చేస్తుంది. బైటకెళ్ళి ఉద్యోగం చేసి సంపాదించే ఓ చిన్నపాటి ఉద్యోగస్థురాలి జీతాన్ని, ఇంటిపట్టునే ఉండి, అవలీలగా సంపాదిస్తోంది. సంపాదిస్తున్నానన్న గర్వాన్నీ ప్రదర్శించదు. భర్త ఇంట్లో ఉన్నంతసేపూ తన పనులన్నీ కట్టిపెట్టి అతనికే తన టైమ్‌ని కేటాయిస్తుంది. అతని అలసట తీరేలా లాలిస్తుంది. అందుకే అతనూ ఈమెని ప్రాణంలా చూసుకొంటాడు. జీవితాన్ని అందంగా, సుఖవంతంగా మలుచుకోవటం ఏ కొద్దిమందికో సాధ్యపడుతుందేమో. అదీ ఓ కళే. అది లేకనే తను తన కాపురంలో చేజేతులా నిప్పులు పోసుకొంది- ఆ ఆలోచన రాగానే తెగిన దండలోని ముత్యాల్లా కన్నీళ్ళు జలజలా రాలాయామె బుగ్గల మీదికి. తుడుచుకొని తలొంచుకుని పనిలో లీనం కావడానికి ప్రయత్నించినా మనసు మాత్రం గతంలోకి పరుగు తీసింది.

''ఆ అబ్బాయికేం తక్కువని వద్దంటున్నావ్? ఏదో ఉద్యోగం చేస్తున్నాడు. ముఖ్యంగా ఏ చెడ్డ అలవాట్లూ లేవు. అత్తా ఆడబిడ్డల పోరూ లేదు. పైగా పైసాకట్నం వద్దన్నాడు. ఇంతకన్నా ఏం కావాలి చెప్పు'' శాంతికి, నచ్చజెబుతూ అంది ఆమె తల్లి సావిత్రమ్మ.

''పైసా కట్నం వద్దన్నాడని, ఆ నల్లటి కురూపిని చేసుకోవాలా? ముష్టి మూడు వేల జీతమూ, ఓ

జీతమేనా? ఇదుగో చాలీచాలని జీతంతో నువ్విప్పుడెన్ని బాధలు పడుతున్నావో. అన్ని నేనూ పడాలా?'' ఉక్రోషంగా అంది శాంతి.

''మీ నాన్నకొచ్చే దాంతో మనం ఐదు గురం బతకాలి కాబట్టి చాలటం లేదు మీ ఇద్దరికీ ఆమాత్రం సరిపోదేంటి? ! అలవాటు లేని వాడికి మూడు వేల్ చ్చినా లక్షణంగా ఇల్లు నడుపుకొ టాడు. చెడ్డలవాట్లున్నవాడు ముప్పై వేలు సంపాదించినా పెళ్ళాన్ని పస్తులు చుతాడు. పోనీ అతని సంపాదన సరిపో దనుకొంటే, నువ్వూ చిన్న జా చేసుకో. మన మొహాలకీపా సంబంధం రావటం అదృష్టమేనే- ఆల చించు'' కాస్త విసుగ్గా అంది సావిత్రమ్మ

''ఏం నా మొహానికేం తక్కువైంది నేనూ ఉద్యోగం చేసేకాడికి మొగుడెంద కికి? ఆ ముఖం చూస్తేనే చిరాకొచ్చింది పెద్దముక్కు, చప్పిదవడలు. నా పక్క ఏమన్నా బాగుంటాడా? మీకసలు ఎ నచ్చాడో నాకర్థం కావటం లేదు'' అం కంటే చిరాగ్గా అంది శాంతి.

''అందచందాలు శాశ్వతమేంటే ఇప్పుడంటే వండుకు తింటున్నాడ పైగా అతని మంచీ చెడ్డా పట్టించుకో వాళ్ళు లేక అలా ఉన్నాడు. కాస్త ఒళ్ళొ బాగానే ఉంటాడు. ఐనా నువ్వెంతసేపు నీ రంగూ, అందం చూసుకొ మురుస్తూ ఉన్నావ్ గానీ, ఒకరిద్దరు పిల్లలు పుడితే నీ అందం ఇల ఉంటుందేంటి? మీ నాన్నకా రిటై య్యేందుకు ఎక్కువ కాలం లేదు. పి పిచ్చి ఆలోచన్లు మాని పెళ్ళికి ఒప్పుకో ఇంకా నీ వెనుక ఇద్దరున్నారు మాకు అంది కటువుగా సావిత్రమ్మ. దాం అయిష్టంతోనే పెళ్ళికి తలొగ్గిం శాంతి.



అది వారి మొదటి రాత్రి.

మంచం మీద పడుకొని, తన రాక్షస ఎదురుచూ స్తోన్న రాజారావ్‌ని చూస్తే జుగుప్సతో ఒళ్ళు జలద రించింది శాంతికి. అతని నలుపు, తన మేని పసిమి ఛాయకి అంటుతుందేమోనని కలవర డింది.

''రా! శాంతీ'' చిరునవ్వుతో పిలు స్తోన్న అతన్ని కళ్ళెత్తి చూసింది.

'ఈ చప్పిడి దవడల వాడి పెదాల వీ తన అంద మైన పేరు ఎన్నిసార్లు ఖూనీ చేయబడు తుందో- ఖర్మ' అనుకొంది. అత ంటే తేలిక భావం- తన అందానికి దాసుడయి ాడని.

అతను ఒంటిమీద చేయి వేస్తే క తప్పదన్న ట్లుగా కళ్ళు మూసుకొని ఒళ్ళు అప్పగించిందే తప్ప, మొదటి రాత్రి ఆనందాన్నేమాత్రం అనుభ వించలేదామె.

ఏదో నమ్మకంతో- ఒక్కోసారి సూటిగానే తన అంద చందాల్ని ఎగతాళి చేస్తున్నా, ఉద్యోగాన్ని దెప్పిపొడు స్తున్నా, 'పాపం చిన్నపిల్ల, ముందు ముందు తనే అర్థం చేసుకొంటుందిలే' అనుకొంటూ అతడెంత సమాధానపడినా, నిరాశే మిగిలింది.

తనలాంటి అందగత్తెని ఏ అందాల రాకుమా రుడో ఇంటి ముందుకు కార్లో వచ్చి తీసుకుపోతాడని,

**వాలి హిరణ్మయీదేవి**

ఆమె చదివిన పిచ్చి నవలలు, శాంతి పైత్యాన్ని పెంచాయే తప్ప తగ్గించలేదు.

జీవితం అంటే ఏంటో విడమరిచి చెప్పే నవ లలూ జీవితాన్ని సంతృప్తితో ఎలా సుఖమయం చేసుకోవాలో చెప్పే నవలలు రాజారావ్ ఏరి తెచ్చినా, అవి చదివితే బోర్ అంటూ తేల్చి పారే సేది. ఎక్కువ సంపాదన లేని అతను గడ్డిపోచలా తోచాడే తప్ప, తనకి ఆమాత్రమయినా సంపాదించే అర్హతలుగానీ, తెలివితేటలు లేవని గానీ ఆమెకే నాడూ స్ఫురించలేదు. దొరికే తీరిక సమయాన్ని, హస్కు కొట్టడానికి వినియోగించేదే గానీ ఉపయో గించుకునేది కాదు. అక్కడికి ఇంటిపనిలో చాలా భాగం రాజారావే చేసేవాడు 'అందమయిన తన

## మధురానుభూతులు

**అందాలభామ సంగీతని కదిపితే ఎన్నో సంగతులు చెబుతుంది. థాయ్ ఫుడ్ అంటే చెవికోసుకునే సంగీతకి జూలియా రాబర్ట్స్, సాండ్రా బుల్లక్ అంటే ఎంతో ఇష్టమంట. బీచ్‌ల్లో తిరగడం ఎక్కువ ఇష్టమని చెప్పే సంగీత మంచి బ్రేక్ కోసం చూస్తోంది. 'సామూ' అని అందరిచేత పిలిపించుకునే సంగీతకి మగవారిలో సింప్లిసిటీని ఇష్టపడతానంటోంది. బిగ్గరగా అరవడం లేని గొప్పలు చెప్పుకునే అబ్బాయిలంటే అసహ్యం అని చెప్పే సంగీతం సినిమా ఇండస్ట్రీలో మంచి టాలెంట్ ఉన్న పీ కోయిన్గా ఎదగడంతో పాటూ వ్యక్తిగతజీవితంలో కూడా మధురానుభూతలు చవిచూడాలని ఉందంటోంది. అన్నట్టు ఆమె ఖాళీ సమయాన్నంతా నిద్రలోనే గడుపుతుందిట. ఆ టైంలో ఎవరైనా నిద్రలేపితే ఎక్కడలేని కోపం వస్తుందని చెబుతోంది ముద్దుగుమ్మ.**

భార్య సుఖపడాలనుకొంటూ'. ఒక్కనాడయినా, దగ్గర కూర్చొని ఆప్యాయంగా అన్నం పెట్టేది కాదు. సాధ్యమయినంత వరకూ అతన్ని తప్పించుకు తిరగడానికే ప్రయత్నించేది.

తనకన్నా ఏడేళ్ళు చిన్నదయిన ఆమెకింకా మెచ్యూరిటీ రాలేదని సరిపెట్టుకు వస్తున్న రాజారావ్‌కి ఆమె డబ్బున్న-అందమైన ఎదురింటి సుగుణాకరంతో పెంచుకొంటున్న అనుబంధం అర్థం కాలేదు. అతనితో ఆమె చెప్పాపెట్టకుండా లేచిపోతుందన్న ఆలోచన రాలేదంటే అదతని సంస్కారం.

శాంతి అందమంతా జుర్రుకొని, ఆ తర్వాత తన పెద్దలు తెచ్చిన జమీందారీ సంబంధాన్ని కట్టుకొని, శాంతికి ఉద్వాసన చెప్పాడు సుగుణాకరం. రెండు సంవత్సరాలయినా తిరక్కముందే.

దాంతో పుట్టింటికిగానీ, భర్త దగ్గరికి కానీ తిరిగి వెళ్ళలేక ఒంటరిగా బతకడం నేర్చుకొంది శాంతి. లేచొచ్చిన ఆడదాన్ని ఎంత తేలిగ్గా చూస్తారో అనుభవంలోకి వచ్చింది.

''గంటకొస్తావా? రాత్రికుంటావా'' అనే మగాళ్ళని తప్పించుకోలేకపోయింది.

ఆకలి దెయ్యం కోరల్లో చిక్కుకుపోయి, భర్త సహృదయం అర్థమయ్యేసరికే, ఆమె జీవితం నాశనమయింది. తనను తప్పక క్షమిస్తాడన్న ఆశతో రాజారావ్ ఇంటికి వెళ్ళినా, అతనా ఇల్లు ఖాళీ చేసేశాడనీ, మంచి ఉద్యోగం వచ్చి వేరే ఊరు వెళ్ళిపోయాడని, తెలిసి నిరాశపడింది. ఆ ఊరు వదిలేసింది.

మరో నాలుగు సంవత్సరాలు నికృష్టంగా గడిపింది.

ఆఖరికి ఓ రోజు తినడానికి తిండి దొరక్క అడుక్కొంటూ, రోడ్ క్రాస్ చేయబోయి, ఓ ఆటో కింద పడిపోయింది.



అదే ఆటోలో ప్రయాణిస్తున్న రాజారావ్, ఆమెని హాస్పిటల్లో అడ్మిట్ చేయించాడు.

ఆమె పరిస్థితిని చూసి చలించిపోయాడు.

'ఎంత కాదనుకొన్నా ఒకప్పుడామె తన భార్య' అన్న భావనతో ఆమె రోగాలని నయం చేయించాడు. తర్వాత ఆమెకి స్పష్టంగా తన మనసులోని మాట చెప్పాడు.

''నా బొందిలో ప్రాణం ఉన్నంతవరకూ నిన్ను పోషిస్తాను. కానీ మన మధ్య భార్యాభర్తల సంబంధం ఉండదు. నువ్వా ఈ సంగతి నోరు జారొద్దు. నువ్ నోరు జారిననాడు నీకిక తిండికి కూడా గతి ఉండదు. రెండేళ్ళ క్రితం నేను పెళ్ళి చేసుకున్నాను.

నా భార్య ఇప్పుడు గర్భవతి. పనిలో సాయంగా ఉంటుందని నీకు నా ఇంట్లో ఆశ్రయమిస్తాను. నీకెంత కాలం ఇష్టమన్పిస్తే అంతకాలం పనిమనిషిగా ఉండు. అంతకు మించి ఆశించవద్దు. నీకీ ప్రపోజల్ నచ్చకుంటే నీ పాత రోత బతుకులోకి వెళ్ళు'' అన్నాడు కచ్చితంగా.

అయినా, శాంతి కళ్ళకపుడు కోరి వరాలిచ్చే ఇలవేల్పులానే కన్పించాడు రాజారావ్. శారద లాలనలో శ్రద్ధతో మునుపటికన్నా ఒళ్ళొచ్చి, నిండు బుగ్గలతో, కాస్త రంగుదేలి అందంగా కన్పిస్తున్న రాజారావ్‌ని చూసినపుడు, తనెంత మూర్ఖత్వంతో ప్రవర్తించిందో అర్థమయిందామెకి. తనకిది సరైన శిక్షే అనుకొంది.

అతన్ని పెళ్ళాడిన శారద అందగత్తె కాకపోయినా, ఆమె ఎంత సద్గుణవతో, పనిమంతురాలో తెలిశాక, ఆమె అంటే ఈర్ష్య కలగలేదు. 'పోనీలే దేవుడి దయవల్ల మంచి భార్య దొరికి తన భర్త సుఖపడుతున్నాడు' అనుకొనేంతగా ఎదిగింది.

''శాంతమ్మా, వారొచ్చారు. మేం గుడికెళ్ళొస్తాం. ఇల్లు జాగ్రత్త'' అంటున్న శారద మాటలతో ఈ లోకంలోకి వచ్చింది, శాంతి ఉరఫ్ శాంతమ్మ.

శారదను అతి జాగ్రత్తగా పొదివి పట్టుకుని నడుస్తోన్న రాజారావ్‌ను చూస్తూ ''పండంటి బాబునిచ్చి ఈ ఇంట్లో మరిన్ని నవ్వుల పువ్వులు విరిసేలా చేయి తండ్రీ'' అంటూ కన్పించని దేవుడికి విన్నవించుకుంది శాంతమ్మ.